

# మనం

చిత్తూరు | తిరుపతి

మంగళవారం 22, ఏప్రిల్ 2025

4 పేజీలు









# వక్ఫ్ సవరణ చట్టం రద్దయ్యే వరకు పోరాటం కొనసాగుతుంది!

తిరుపతి ఏప్రిల్ 21 మనం న్యూస్ : భారతదేశంలో యావత్తు ముస్లిం మనోభావాలకు వ్యతిరేకంగా కేంద్రంలో కొనసాగుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒక పథకం ప్రకారం మైనార్టీలకు తీరని అన్యాయం చేస్తూనే ఉన్నది, అందుకు నిదర్శనమే బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పడానికి వక్ఫ్ బోర్డ్ కమిటీ లోకి ముస్లింకాని ఇతరులను తీసుకొచ్చే విధానాన్ని అమలు చేస్తున్నదని, ఈ వేళ దేశంలో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు కొనసాగుతూనే ఉన్నాయి, తక్షణం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని సోమవారం ఉదయం 11 గంటలకు "లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక" ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ,సిపిఐ, ఆర్.పి.ఐ ,సిపిఐ (ఎంఎల్) కాంగ్రెస్, వైకాపా మరియు ముస్లిం సంస్థల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో నిరసన కార్యక్రమం జరిగింది అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ :వెంకటేశ్వర్ ఐఏఎస్, కి డిమాండ్ల తో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశంలో హిందువులు ముస్లింల మధ్య గొడవలు సృష్టించి లబ్ధి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది హిందువులకు సంబంధించిన బోర్డులలోకి ముస్లింలను సభ్యులుగా చేర్చుతారని ప్రశ్నించారు . సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ వక్ఫ్ పరిధిలో ఉండే భూములను మోడీ ప్రభుత్వం బలవంతంగా లాక్కొని బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తున్నది దీనిని దేశంలో వామపక్ష పార్టీలు ,కార్మిక సంఘాలు భారీ స్థాయిలో తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి దీనిని ముస్లిం సోదరులు ఐక్యంగా ఉండి సవరణ చట్టం రద్దు అయ్యే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమం లో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ పి అంజయ్య , సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు , సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యార్లపల్లి గోపి , సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పి వెంకటరత్నం , అంకయ్య , లోకేశ్వర్ రెడ్డి , వైకాపా నాయకులు మహమ్మద్ ఖాద్రి , ఇమ్రాన్ మరియు ముస్లిం పెద్దలు మొహమ్మద్ ఇసాక్ మాలి, రఫీ , హిందూస్తానీ జాఫర్ పులి తదితరులు పాల్గొన్నారు .

## గజవాహనంపై ఊరేగిన అలిమేలుమంగమ్మ



తిరుచానూరు, ఏప్రిల్ 21 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు సోమవారం సాయంత్రం గజవాహనం పై నాలుగు మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. అమ్మవారి జన్మనక్షత్రం ఉత్తరాషాఢ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారిని వేకువజామున సుప్రభాతంతో మేలుకొలిపి, నిత్య కైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీకృష్ణస్వామి ముఖ్యమండపంలో అమ్మవారి ఉత్సవమూర్తికి శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఉంజల్ సేవ నిర్వహించారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న అమ్మవారు గజవాహనం పై తిరువీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దేవరాజులు, ఇంచార్జ్ సూపరింటెండెంట్ ప్రసాద్, ఏవిఎస్వో సతీష్ కుమార్, వి.ఐ. రాము, ఇన్స్పెక్టర్లు సుబ్బారాయుడు, సుభాస్కర్ నాయుడు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే

# ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి.

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, మరియు టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్**



రాయచోటి, ఏప్రిల్ 21 మనం న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారురాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం– పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని వారి సమస్యను సావధానంగా వినాలన్నారు సమస్య ఏమిటి దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

**అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్**


ఎన్నో వ్యయ ప్రయాసలతో సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ స్నాక్స్ వాటర్ బాటిల్ టీ సౌకర్యాలను కల్పించారు అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు మదనపల్లి మండలం బి కే పల్లి గ్రామానికి చెందిన గంగ మాత తన ఆధార్ కార్డు రేషన్ కార్డు లింకేజీ సమస్య ఉందని తన సమస్యను పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు సుండుపల్లి మండలం రెడ్డివారి పల్లి గ్రామానికి చెందిన లక్ష్మయ్య తన రేషన్ కార్డును గత ప్రభుత్వంలో అకారణంగా తొలగించారని తనకు నూతన రేషన్ కార్డు మరియు ఆరోగ్యశ్రీ కార్డులను ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు రాయచోటికి చెందిన హజరత్ తనకు ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదం లో కాలు పోగొట్టుకున్నానని వేలూరు సిఎంసి ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నానని వైద్య ఖర్చులకు సహాయం అందించవలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ డిఆర్ఓ మధుసూదనరావు రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు



## నరసింహ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కోట వినుత

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 21,మనం న్యూస్. యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ కి శ్రీకాళహస్తి జనసేన ఇంఛార్జి వినుత కోటా శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్ ఇటీవల ఆంధ్ర రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సోమవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా మర్యాదపూర్వకంగా తిరుపతి లోని వారి నివాసం వద్ద కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ఉన్న యాదవ సోదరుల అభివృద్ధికి కృషి చెయ్యాలని కోరారు.


## తిరుమల శ్రీనివాసుడిని దర్శించుకున్న శ్రీనివాసరాజు



తిరుమల,ఏప్రిల్ 21,మనం న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలో దాదాపుగా ఎనిమిది సంవత్సరాల కాలం పాటు టీటీడీ సంయుక్త కార్య నిర్వహణ అధికారిగా పనిచేసి ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం మౌలిక సదుపాయాలు, ప్రాజెక్టుల ప్రభుత్వ సలహాదారుడిగా పనిచేస్తున్న కే.ఎస్ శ్రీనివాసరాజు సోమవారం ఉదయం స్వామివారి నైవేద్యం విరామ సమయం అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు దర్శనం అనంతరం రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా టీటీడీ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

### గ్రామాలలోని ప్రజల సమస్యల పరిష్కారానికి

# పంచాయతీ సెక్రటరీలు కీలక పాత్ర పోషించాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి, ఏప్రిల్ 21 మనం న్యూస్: గ్రామాలలోని ప్రజల సమస్యల పరిష్కారానికి పంచాయతీ సెక్రటరీలు కీలకపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్నమయ్య జిల్లాలోని అన్ని మండలాల ఈవో పి ఆర్ డి లు లు మరియు పంచాయతీ సెక్రటరీలతో గ్రామాలు మరియు మండలాలలో జరుగుతున్న చెత్త సేకరణ పన్నుల నిర్వహణ నీటి సరఫరా గ్రీన్ అంబాసిడర్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ సెక్రటరీలకు కు కేటాయించిన మొత్తం 29 రకాల విధులను బాధ్యతగా నిర్వహించాలని ఆదేశించారు జిల్లాలోని అన్ని పంచాయతీలలో తాగునీటి సమస్య ఉండరాదని ఏ ప్రాంతాలలో తాగునీటి సమస్య వస్తుందో ముందుగానే అంచనా వేసుకొని తగు చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలన్నారు గ్రామీణ నీటి సరఫరా శాఖ సిబ్బందితో సమన్వయం చేసుకొని ఆరేడబ్ల్యూఎస్ 1 యాప్ ద్వారా తాగునీటి వినియోగాన్ని ఎప్పటికప్పుడు రిపోర్టు చేయాలన్నారు గ్రామాలలోని ట్యాంకులను శుభ్రపరచడం పట్ల దృష్టి సారించాలని అవసరానికి తగ్గినట్లుగా క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు గత శనివారం జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ వ్యర్థాలపై అవగాహన ను దృష్టిలో పెట్టుకొని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు సేకరించాలని ఆదేశించారు జాతీయ రహదారుల పక్కన చెత్త కనపడకూడదని జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో పరిశీలించి ఎక్కడైనా చెత్త ఉంటే వాటిని తొలగించాలని ఆదేశించారు ఈవోపీఆర్డీలు మరియు పంచాయతీ సెక్రటరీలతో డివిజన్ల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించుకొని నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని డిపిఓను ఆదేశించారు ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి సేకరించి అభిప్రాయాల పట్ల ప్రభుత్వం దృష్టి సారించిందని ప్రజలు మంచి అభిప్రాయాలు ఇస్తేనే సిబ్బంది బాగా పనిచేసినట్లు అని పేర్కొన్నారు ఫైనాన్స్ కమిషన్ వారిచే నిధులపై ఆధారపడకుండా పన్నుల సేకరణ పై దృష్టి సారించాలని సూచించారు. నిధుల సేకరణ పై పంచాయతీ సెక్రటరీలు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు

ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి తదితరులు పాల్గొన్నారు



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి

**జస్టిస్ ఎన్వీ రమణ**

తిరుమల,ఏప్రిల్ 21, మనం న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని భారతదేశ సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ కుటుంబ సభ్యులతో కలసి సోమవారం ఉదయం స్వామివారి నైవేద్యం విరామ సమయం అనంతరం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయం మహాద్వారం వద్దకు చేరుకున్న వీరికి టీటీడీ అదనపు కార్యనిర్వహణాధికారి సీ.హెచ్ వెంకయ్య చౌదరి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయంలోని రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా టీటీడీ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామి వారి ఆలయానికి ఎదురుగా ఉన్న అఖిలాండం వద్దకు చేరుకుని స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతులు సమర్పించి పూజలు చేశారు. సమీపంలోని బేడి ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు.

# విశాఖ శారదా పీఠానికి టిటిడి నోటీసులు..

**మఠం భవనాన్ని ఖాళీ చేసి అప్పగించాలని నోటీసులు..**

**న్యాయస్థానం అనుకూల తీర్పుతో టిటిడి చర్యలు....**



తిరుమల,ఏప్రిల్21,మనం న్యూస్:తిరుమలలోని విశాఖ శారదా పీఠం భవనాన్ని తమకు అప్పగించాలని మఠానికి నోటీసులిచ్చింది టిటిడి. తిరుమల గోగర్భం డ్యామ్ సమీపంలో ఉన్న విశాఖ శ్రీశారదా పీఠం భవనం ముందు, వెనుక నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టారు.. అయినా గత వైసిపి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆక్రమణలను క్రమబద్ధీకరించింది. దీనిపై ప్రజాసంఘాలు, హిందూ ధర్మ పరిరక్షణ సంఘాలు మఠం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. అయితే ఏపిలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమలలో ప్రక్షాళన మొదలుపెట్టింది. ఇందులో బాగంగా విశాఖ శారదా పీఠం మఠం భవన నిర్మాణంలో ఆక్రమణలు, అవకతవకలు జరిగినట్లు టిటిడి అధికారుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా, తిరుమలలో శారదా పీఠం ఆక్రమణలను తొలగిస్తామని టిటిడి పాలక మండలి స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో టిటిడి ఎస్టేట్ విభాగం అధికారులు విశాఖ శారదా పీఠానికి షోకాజ్ నోటీసులు జారీ చేయగా మఠం నిర్వాహకులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నిబంధనలను మఠం ఉల్లంఘించిందని న్యాయస్థానం గుర్తించడంతోపాటు మఠంపై చర్యలు తీసుకునే అధికారం టిటిడికి ఉందని న్యాయస్థానం టిటిడి కి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో 15 రోజుల్లోపు మఠాన్ని ఖాళీ చేసి భవనాన్ని అప్పగించాలని టిటిడి ఎస్టేట్ విభాగం నోటీసు జారీ చేసింది.

## మఠం భూములు అన్యక్రాంతం, భూ రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి

# గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు బాధ్యతగా పనిచేయాలి

**సర్పంచ్ డాక్టర్ హబీబ్ భాషా.**



పీలేరు ఏప్రిల్ 21 మనం న్యూస్: పీలేరు మేజర్ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు యూనియన్ గా ఏర్పడి అధ్యక్షుడు కార్యదర్శులు సభ్యులనుఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో సర్పంచ్, వార్డు సభ్యులు కార్యదర్శితో సమావేశం ఏర్పాటు చేసి యూనియన్ నాయకులను సభ్యులను పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు బివి రమణ వెంకటరామయ్య మాట్లాడుతూ కార్మికులందరూ ఐకమత్యంగా ఉండి ఎటువంటి విభేదాలు లేకుండా ఎవరికి ఏ సమస్య వచ్చినా ఐకమత్యంగా నిర్ణయాలు తీసుకుని అధికారులకు తెలియజేద్దామని అన్నారు. పంచాయతీ కార్యదర్శి గురు మోహన్ మాట్లాడుతూ సమస్య వచ్చినప్పుడు ముందుండేవాడే నాయకుడుఅని రెండు కోట్లు అప్పులు ఉన్నాయని. జీతాలు పియఫ్ ఇవ్వాలని. జీతాలు ప్రతి నెల సక్రమంగా ఇచ్చేలా చేస్తామని జీతాల పెంపుకు సమస్యలు పరిష్కారంకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. సర్పంచ్ డాక్టర్ హబీబ్ బాషా మాట్లాడుతూ కార్మికులు అందురు బాగుండాలి అనిమొదట సారి3000వేలురూపాయలు పెంచానని కార్మికులు లాగాయూనిపాం వేసుకొని కార్యాలయంకు వచ్చాను. కార్మికులువారి వారి విధులు సక్రమంగా చేయాలని కోరారు. కొత్తగా ఎన్నికైన యూనియన్ సభ్యులుకు పంచాయతీ మేస్త్రీలకు ఈవో గురు మోహన్కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుల శ్రీనాథ్ రెడ్డి, అభిద్, నాగభూషణం,నాయకులునారే వెంకటరమణారెడ్డి మనోదయరెడ్డి, పంచాయతీ కార్మికులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.టి.ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ ప్రభుత్వానికి,

# ప్రజలకు మధ్య సత్యసంధాన వేదిక కార్యక్రమం



**ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర.**

చిత్తూరు జిల్లా/ బంగారుపాళ్యం మండలం ఏప్రిల్ 21. మనం న్యూస్: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలానికి చెందిన ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షులు జొన్నావుల సురేంద్ర సోమవారం ఆర్.టి.ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమం పై మాట్లాడుతూ, ప్రజల హక్కుల కోసం పోరాడే వేదికల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, నిజంగా ప్రభావవంతంగా పనిచేసే సంస్థలు మాత్రం అరుదు అని తెలిపారు. అలాంటి సంస్థల్లో అగ్రగామిగా నిలుస్తోంది ఆర్.టి.ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్. ఈ సంస్థ గవర్నమెంట్ అధికారులకు ఇబ్బందులు కలిగించకుండా, ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా తటస్థంగా పనిచేస్తోంది.ఆర్.టి.ఐ చట్టం ద్వారా సమాచారం పొందడం ద్వారా సామాన్య ప్రజానీకానికి స్వచ్ఛమైన పాలన గురించి అవగాహన పెంచే దిశగా ఈ సంస్థ నిరంతరం కృషి చేస్తోంది. ప్రజల హక్కులను సమర్థవంతంగా కాపాడటంలో, ప్రభుత్వ పాలనలో పారదర్శకత తీసుకురావడంలో ఈ సంస్థ పాత్ర ఎంతో గొప్పది.ఇది అధికారుల పనితీరుపై దాడి చేయడం కాదు, గానీ వారి విధుల్లో ఉండే లోపాలను పద్ధతిగా వెల్లడించి, ప్రజల సమస్యలకు శాస్త్వత పరిష్కారం చూపించే ప్రయత్నం. ప్రభుత్వ శాఖలు, అధికారులు, ప్రజల మధ్య వారధిగా నిలబడి ఆర్.టి.ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ పని చేస్తోంది.ఈ సంస్థ వెనుక ఉన్నదీ ఒక స్పష్టమైన లక్ష్యం సమాజానికి సమాన న్యాయం అందించాలి. "ప్రతి పౌరునికి గౌరవం కలిగే విధంగా పాలన జరగాలి" అనే ధ్యేయంతో ముందుకెళ్తోంది. వలు సంఘటనల్లో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఈ సంస్థ, వాటిని పరిష్కరించే దిశగా గవర్నమెంట్ యంత్రాంగాన్ని కార్యాచరణలోకి తేవడంలో విజయవంతమైంది. ఇది సంస్థ విశ్వసనీయతకు నిదర్శనం.పారదర్శకత, న్యాయం, సామాజిక బాధ్యత అనే విలువలతో ముందుకెళ్తున్న ఆర్.టి.ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ ఇంకా మరెన్నో జీవితాల్లో వెలుగులు నింపాలన్న ఆశయంతో సాగుతోందని రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మఠం భూములు అన్యక్రాంతం, భూ రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి



**తిరుపతి రూరల్ టిడిపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి.**





తిరుచానూరు, ఏప్రిల్ 21 (మనం న్యూస్) చంద్రగిరి నియోజకవర్గము, తిరుపతి రూరల్ మండల పరిధిలోని మఠం భూములు అన్యక్రాంతమవుతున్నాయని, తెలుగుదేశం పార్టీ తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి అన్నారు. తిరుపతి కలెక్టరేట్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో పలువురు టిడిపి నేతలతో కలిసి ఆయన మఠం భూములు ఆక్రమణ అరికట్టాలని, ఆక్రమించుకొని నివాసాలు ఏర్పరచుకున్న వారి పైన చర్యలు తీసుకొని మఠం భూములు ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలని, కలెక్టరేట్ ప్రజా వేదికలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి రూరల్ (మండలం) టిడిపి అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వరస్వామి వారితో పాచికలు ఆడిన, పరమ భక్తుడిగా పెరుగాంచిన శ్రీ హాతిరాంజీ బావాజీ పేరుతో హతిరాంజి మఠం ఏర్పడి, ఆమఠానికి వేలాది ఎకరాలను భూములను పలువురు భక్తులు విరాళంగా అందించారని, ఆ భూములు చాలా సంవత్సరాల వరకు పదిలంగా ఉండేవని తిరుపతి నగరం విస్తరిస్తున్న నేపథ్యంలో మఠం భూముల పైన రాబందుల కళ్ళు పడ్డట్టు వైసిపి నాయకుల కళ్ళు మఠం భూముల పై పడి దర్జాగా దోచుకొని, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి కోట్లు గడిచారని ఈశ్వర్ రెడ్డి ఆరోపించారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో 2019 నుండి 2024 మధ్యకాలంలో తిరుపతి గ్రామీణ, మండలం పరిధిలోని దామినేడు నుంచి సి. మల్లవరం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న మఠం భూములు, వంక పోరంబోకు, చెరువులు, వాగులు, ప్రభుత్వ భూములు, వేదాంతపురం, అవిలాల రెవెన్యూ పరిధిలో ఉన్న హథీరాంజీ మఠం భూములను మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, అండదండలతో గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే, వారి అనుచరులు, బినామీలు ఆక్రమించికొన్నారని, పాత రికార్డుల ప్రకారం మఠం భూములు సుమారు 2000 ఎకరాల ఉండేవని, అయితే వాటిలో సగానికి పైగా భూములు వేదాంతపురం, అవిలాల రెవెన్యూ పరిధిలో సర్వే హద్దుల్లోని హథీరాంజీ మఠానికి చెందిన ఇనాం భూములు, మరికొన్ని మఠాలకు సంబంధించిన భూములు, వంకలు, పోరంబోకులు, చెరువులు ఎక్కడపడితే అక్కడ అక్రమంగా ఆక్రమణకు గురయ్యాయని, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అండదండలతో ఆయన అనుచరులు ఈ భూములను కబ్జా చేసి అడ్డదారిలో పట్టాలు పొందారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ వీటిపై ప్రత్యేక చొరవ చూపి ప్రస్తుతం ఆక్రమణలో ఉన్న భూములను, అక్రమ కబ్జాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపేందుకు మఠం భూములను పరిరక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి మఠానికి చెందిన భూములను, కబ్జాకు గురైన భూములను ప్రభుత్వం తిరిగి పొందే విధంగా చర్యలు తీసుకోవాలని బాధ్యులపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరినట్లు ఈశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అలివినేని మధు, చంద్రగిరి టిడిపి మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, మధు శేఖర్, తిరుచానూరు గ్రామ కమిటీ అధ్యక్షులు కిషోర్ రెడ్డి, ధామ సాయిరాయిల్, ఉమ్మడి చిత్తూరు జిల్లా టిడిపి కార్యదర్శి మోహన్ రెడ్డి, కలీం, తిరుచానూరు వార్డ్ నెంబర్ మునిరత్నం రెడ్డి, శ్రీనివాసులు, వాసు, తదితరులు పాల్గొన్నారు.

# బోడెవాండ్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడుగా వైకాపా రవి

**చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలుగా కృషి చేస్తానంటూ వ్యక్తం**

**వైకాపా రాష్ట్ర విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు డా ఓబుల్ రెడ్డి సన్మానం**





చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 21 మనం న్యూస్: చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బోడెవాండ్లపల్లి పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రవి ని నియమించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం బోడెవాండ్లపల్లి పంచాయతీలో గ్రామస్థాయి నుంచి పార్టీ క్యాడర్ను బలోపేతం చేస్తానట్లు తెలిపారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ గెలుపు కోసం అహర్నిషలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. తనపై నమ్మకంతో ఎర్రవారి పాళెం మండలం బోడేవాండ్లపల్లి గ్రామానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు చెవిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన రవికి పలువరు తమ అభినందనలు తెలిపారు. బోడేవాండ్లపల్లి గ్రామంలో అధ్యక్షుడు రవి నాయకత్వంలో పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పలువురు పేర్కొన్నారు.

అలాగే వైయస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నికైనా సందర్భంగా డా.బి.ఓబుల్ రెడ్డి కి శాలువా,పూలమాల తో సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎర్రవారిపాళ్యం మండలం యువజన విభాగం నేతలు బొకే వెంకటరమణ నాయక్,సుబ్బు నాయక్,రెడ్డి ,వెంకటేష్ నాయక్, సాగర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లు కరపత్రం విడుదల చేసిన బీజేపీ

**పేద ముస్లింలకు, యువతకు న్యాయం చేయడానికే వ క్ఫ్ సవరణ బిల్లు**



మదనపల్లి, ఏప్రిల్ 21,మనం న్యూస్: మదనపల్లె భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ ఆధ్వర్యంలో,వక్ఫ్ సవరణ కరపత్రాన్ని విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దశాబ్దాలుగా పేద,బడుగు, బలహీన, ముస్లింలు, ముస్లిం మహిళలు, ముస్లిం యువతకి జరుగుతున్న అన్యాయాన్ని సరిచేయడానికే, వక్ఫ్ సవరణ చట్టం-2025ను ప్రధాని మోడీ తీసుకురావటం జరిగిందని, అన్నారు. వక్ఫ్ ఆస్తుల ద్వారా వచ్చే సంపదని పేద ముస్లింల యొక్క వైద్యానికి, విద్యకి, ముస్లిం వితంతువులు యొక్క పోషణకి,ముస్లిం యువతకి ఉపాధి ఉపయోగపడాలని ఉన్నా, ఇన్ని దశాబ్దాలుగా వాళ్లకి అన్యాయం చేసి, కొంతమంది వారి స్వప్రయోజనాలకి వాడుకున్నారని, అన్నారు. అటువంటి దోపిడీనీ ఈ చట్టం అరికెడుతుందని, నిరుపేద ముస్లింలను ఆదుకుంటుందని, అన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర వక్ఫ్ బోర్డులలో ఇకపై తప్పనిసరిగా ముస్లిం మహిళలకు, బలహీవర్గ ముస్లింకి చోటు దక్కుతుందని, ఆ విధంగా చట్ట సవరణ చేశారని, వీరికి దశాబ్దాలుగా ఈ అవకాశం దక్కలేదని వాపోయారు. వక్ఫ్ సవరణ చట్టం-2025 పై అన్ని వర్గాల ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కలిగించటానికి, జాతీయస్థాయిలో ఈ కార్యక్రమానికి బిజెపి శ్రీకారం చుట్టిందని, అన్నారు. దీనిలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధీశ్వరి ఆదేశాలతో, వచ్చే రెండు వారాలపాటు మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు, వివిధ కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని, తెలిపారు. దీనిలో భాగంగా వక్ఫ్ చట్టానికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన కరపత్రాల పంపిణీ, వివిధ వర్గాల ప్రజలతో మాట్లాడటం, జిల్లా రాష్ట్ర స్థాయి సదస్సులు నిర్వహించడం వంటివి ఉన్నాయని, చెప్పారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా నాయకులు షబ్బీర్ రహ్మద్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి , సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, పులి నరేంద్ర కుమార్, పిల్ల స్వామి నాయక్, కార్యకర్తలు, నాయకులు పాల్గొనడం జరిగింది

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కోళ్లు పంపిణీ చేసిన కుమారుడు మనోదయరెడ్డి



పీలేరు ఏప్రిల్ 21 మనం న్యూస్: పీలేరు పట్టణంలో చిత్తూరు మార్గంలో ఉన్నపోసిమిరెడ్డి మనోదయరెడ్డి తన తల్లిదండ్రులైన విశ్రాంత ఉపాధ్యాయులు స్వర్గస్తులు పియం నారాయణరెడ్డి హెలెన్ కుమారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఈస్టర్ డే రోజున పేదలకు బియ్యం పంపిణీ, నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తుంటారు ఐతే ఈ సంవత్సరం వినూత్నంగా పంచాయతీ పారిశుధ్య కార్మికులకు, హాస్పిటల్లో పనిచేసే కార్మికులకు165 కోళ్లను పంపిణీ చేసి తల్లితండ్రుల పైనఉన్నమమకారాన్నిఅభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లితండ్రులనుకొంత మంది భారంగా భావించిఆశ్రమాలకు వదిలేసే ఈ రోజుల్లో తల్లితండ్రులరుణం తీర్చుకోవాలని సంకల్పంతో ప్రతి సంవత్సరం తల్లిదండ్రుల పేరుతో పేదలకు సహాయం చేయడం ఆనవాయితీగా వస్తుందనివారుఏ లోకంలో ఉన్నపుణ్యలోకాలుచేరాలని ఉద్దేశంతో వారి పేరున పేదలకు సహాయం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. పారిశుధ్య కార్మికులకు కోళ్ల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని పంచాయితీ సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాషా, పంచాయతీ కార్యదర్శి గురు మోహన్ వార్డు సభ్యులు మనోదయరెడ్డి ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారే వెంకట్ రమణారెడ్డి దినకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.



చౌడేపల్లి ఏప్రిల్ 21 మనం న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం నియోజకవర్గంలోని మల్లం గ్రామంలో దళితులను గ్రామ బహిష్కరణ చేసిన వారిపై చట్టపరంగా శిక్షించాలని కెవిపిఎస్ నాయకుడు వాసు దళిత సంఘం నాయకుడు శేఖర్ నాయకుడు డాక్టర్ చంద్రలు డిమాండ్ చేశారు ఈ మేరకు సోమవారం స్థానిక బస్టాండ్ నందు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు ఆధునిక యుగంలో దళితులను టీ కొట్టులు చిల్లర దుకాణాల దగ్గరకు రానివ్వకుండా చేయడం అ ప్రజాస్వామికమన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలను అనుభవిస్తున్న అగ్రకులాల వారు దళితులనే గ్రామ బహిష్కరణ చేయడం అనాగరికమని వారిని చట్టపరంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్టీ సంఘ నాయకుడు హరిబాబు కృష్ణప్ప రాఘవ గుర్రప్ప వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ పై అవగాహన కార్యక్రమం



వెదురు కుప్పం. మనం న్యూస్ ఏప్రిల్ 21: వెదురు కుప్పం మండలం సోమవారం ఎంపీడీవో కార్యాలయం నందు నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎల్ పురుషోత్తం, అధ్యక్షతన మండలం లోని అందరు పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బందికి హైదరాబాద్ నిజాం ఫిజియోథెరపీ సంస్థ వారిచే ఫిజియోథెరపీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యులు రమేష్, సంతోష్ లు ఎలాంటి మందుల ప్రమేయం లేకుండా చిన్న చిన్న ఎక్సర్సైజు లు చేయడం ద్వారా శారీరకంగా వచ్చే వివిధ రకాల నొప్పులను నివారించుకోవడం గురించి మరియు కండరాలు, కీళ్లు, నరాల సామర్థ్యాన్ని పెంచుకోవడం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఓ నాగమణి గారు, నిజాం ఫిజియోథెరపీ సంస్థ వైద్యులు రమేష్, సంతోష్, పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఏపీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి: జిల్లా ప్రధాన కార్యదర్శి సలీం



పుంగనూరు ఏప్రిల్ 21 మనం న్యూస్: జిల్లా కేంద్రమైన చిత్తూరులో ఈనెల 22న నిర్వహించే ఏపీయూడబ్ల్యూజేఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలని ఆ శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి సలీం పిలుపునిచ్చారు చిత్తూరు జడ్పీ సమావేశంలో ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే సభకు రాష్ట్ర అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ నాయకులు అధికారులు హాజరవుతున్నారని ప్రతి విలేకరి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

**గిరిజన కాలనీలో సందర్శించిన ఉపాధ్యాయులు**





బుచ్చినాయుడు కండ్రిగ ఏప్రిల్ 21:బడి ఈడు పిల్లలు బడిలో చేర్పించాలని ఎంఈఓ సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్ గిరిజన కాలనీ లను సందర్శించ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు సోమవారం మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కల్లివెట్టు పరిధిలో గల గాంధీ గిరిజన కాలనీ, మొక్కల చేను గిరిజన కాలనీ లను సందర్శించి బడి ఈడు పిల్లలను బడిలో చేర్చాలని, 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను సమీప కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో చేర్చాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.విద్యాసంవత్సరం పూర్తవుతున్న నేపథ్యంలో ఆ గ్రామాల్లో ఇంటింటా తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు గురించి వివరించారు. ఈ పర్యటన లో మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రమణ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్, ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, సురేష్ బాబు, లక్ష్మయ్య, మునిమస్తాన్ రెడ్డి, జగన్నాధం లు పాల్గొన్నారు


# కాణిపాకం హుండీ ఆదాయం రూ. 1,71,77,943



కాణిపాకం,ఏప్రిల్ 21 మనం న్యూస్ : శ్రీ స్వామివారి హుండీ లెక్కింపు ద్వారా 24 రోజులకు రాబడిన ఆదాయం - 1,71,77,943/-రూపాయలు, బంగారం :- 165.గ్రాములు, వెండి :-1, కిలోల 350 గ్రాములు గో సంరక్షణ హుండీ ద్వారా - 13,814/-రూపాయలు. నిత్య అన్నదానం హుండీ ద్వారా - 42,436/- రూపాయలు. అమెరికా 309 డాలర్లు ఆస్ట్రేలియా ఐదు డాలర్లు కెనడా 50 డాలర్ మలేషియా నాలుగు రెంగిట్స్ యూరో 10 యూరోస్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 135 ది రా మ్స్ ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ గారు, తెలిపారు, ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు, ఏఈఓలు - రవీంద్రబాబు,హరిమాధవరెడ్డి, ధనంజయ, ప్రసాద్, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు - కోదండపాణి, శ్రీధర్ బాబు, హుండీ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం నాయుడు, దేవస్థానం సిబ్బంది, సేవకులు, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, తదితరులు పాల్గొన్నారు.

## గోవింద ధామం విరాళాలు అందిస్తున్న దాతలు...





చంద్రగిరి ఏప్రిల్ 21 మనం న్యూస్ : మహా ప్రస్థాన గోవింద ధామంకు విరాళాలు కమిటీ మరియు అభివృద్ధి కమిటీ వారికి చంద్రగిరి అభివృద్ధిలో భాగంగా మేము సైతం గోవింద ధామంకు దాతలు ముందుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం చంద్రగిరి పట్టణానికి చెందిన విశ్రాంతి ఉద్యోగి ఉపాధ్యాయుడు వేణుగోపాల్ రూ"50, 116/వేలు, కొందూరు హనుమంతయ్య రూ"20, 000/వేలు విరాళం చెక్కును కమిటీ సభ్యులకు అందించారు. కమిటీ సభ్యులు విరాళ దాతలకు మహా ప్రస్థానం కమిటీ వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గౌస్ బాషా, మాజీ జడ్పిటిసి టిడిపి సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, మహా ప్రస్థానం అధ్యక్షులు నాగరాజు నాయుడు, విశ్రాంతి ఉద్యోగి ఉపాధ్యాయులు రఘు పాల్గొన్నారు.

## మినీ స్టేడియం ఏర్పాటు చేస్తాం...
## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం...

**ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ యుగంధర్ పొన్న, కుమార్తె కిరణ్మయిపొన్న...**




ఎస్ఆర్ పురం ఏప్రిల్ 21 (మనం న్యూస్).. ఎస్ఆర్ పురం మండలంలోని యు.యం.పురం గ్రామం లోని సమ్మర్ స్లామ్" క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి విచ్చేసిన, ఏపీ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పొన్నా యుగంధర్, కుమార్తె కిరణ్మయిపొన్న, ఘన స్వాగతం పలికారు, అనంతరం ఆయన మాట్లాడుతూ.. మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి, భావోద్వేగ ఆరోగ్యానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలియజేసినరు. ఈ టోర్నమెంట్లో మొత్తం 12 చెట్లు పాల్గొనగా ఫైనల్ కి చేరిన రెండు జట్టులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో రెండవ బహుమతి ఎనిమిది వేలు (8000/-) రూపాయలు అందజేశారు..ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం మండలం ఉపాధ్యక్షులు ,చార్లెస్, చందు, ప్రధాన కార్యదర్శి సురేష్, జనసేన ఇన్చార్జి సతీమణి స్రవంతి రెడ్డి, కేపి అగ్రహారం సర్పంచ్ శేఖర్ రెడ్డి, కార్వేటి నగరం టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, కార్వేటినగరం మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నమలై, జన సైనికులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దొడ్ల డైరీ ముజాహిద్దీన్‌ని పరామర్శించిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు



చిన్నమండం ఏప్రిల్ 21 మనం న్యూస్ రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం టౌన్ దొడ్ల డైరీ ముజాహిద్దీన్ రెండురోజుల క్రితం మదనపల్లి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది చిన్నమండం ఇంటిదగ్గర వున్న విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి వెళ్ళి ప్రమాద విషయాలు అడిగి తెలుసుకుని ముజాహిద్దీన్ కు ధైర్యం చెప్పి పరామర్శించారు.

## కుర్నూతల దేవలంపల్లె ముఖ్యమంత్రి చంద్ర బాబు జన్మదిన వేడుకలు... ఘనంగా నిర్వహించిన టిడిపి నాయకులులి



లక్కిరెడ్డిపల్లి ఏప్రిల్ 21 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చందరబాబునాయుడు 75 వ జన్మదినం సందర్భంగా దేవలంపల్లే కు చెందిన టిడిపి నాయకులు ఆద్వర్యం లో గ్రామ టిడిపి నాయకులు ప్రజలు యువత తో కలసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.

# రైతు ఉత్పత్తి దారుల సంఘాలు తో అభివృద్ధి


**ఏరియా కోఆర్డినేటర్ వనజాక్షి**




బుచ్చినాయుడు కండ్రిగ ఏప్రిల్ 21: మండలం కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు మండలం లోని ఇప్పటి వరకు చిన్న సన్నకారు రైతు మహిళలతో ఏర్పాటు చేసిన రైతు ఉత్పత్తి దారులు సంఘాలు లీడర్లుతో సమావేశంనిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏరియా కోఆర్డినేటర్ శ్రీమతి వనజాక్షి మాట్లాడుతూ రైతు ఉత్పత్తి దారులు సంఘాలు పొదుపులు సక్రమంగా చేసుకొంటూ చిన్న చిన్న అవసరాలుకు విత్తనాలు, ఎరువులు కొరకు అప్పులు తక్కువ వడ్డీతో పొందడమే కాకుండా వారికి కావలసిన విత్తనాలు, ఎరువులు అందరు కలసి కొనుగోలు చేయడం, ఉత్పత్తి ఐన పంటను నిల్వ ఉంచి గిట్టుబాటు ధరకు అమ్మడం, పెద్ద గ్రామాలలో రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేసుకొని పరికరాలు లీజుకు ఇవ్వడం మరియు ప్రకృతి వ్యసాయ పద్దతులు అవలంబించడం ద్వారా అభివృద్ధి సాద్యమౌతుందని తెలియ జేశారు, రైతు ఉత్పత్తి దారుల సమాఖ్య జిల్లా ఏపియం శ్రీమతి ద్రాక్షాయణి మాట్లాడుతూ మీరు ప్రతి నెల క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించడం వల్ల ప్రతి నెల మండల స్థాయిలో వ్యవసాయ అనుబంద రంగాల అధికారులు ఈ సమావేశానికి విచ్చేసి వ్యవసాయం లో మెలుకువలు, అధిక దిగుబడి ఇచ్చే వంగడాలు, మార్కెట్లో డిమాండ్ కలిగిన వాణిజ్య పంటలు పైన అవగాహన కల్పించడం జరుగుతుందని తెలియ జేశారు, అదేవిధంగా ఇప్పటి వరకు ఏర్పాటై సక్రమంగా జరుగుతున్న రైతు ఉత్పత్తి దారులు సంఘాలుకు ప్రోత్సాహకంగా మొదటిగా 30 సంఘాలకు రూ. 10000 చొప్పున 3 లక్షలు మంజూరు చేయడం జరుగుతుందని దీనిని వారు రొటేషన్ పద్దతిలో వ్యవసాయానికి వినియోగించు కోవాలని తెలియజేశారు. రైతు ఉత్పత్తి దారులు సమాఖ్య నిర్వహణా మరియు గిడ్డంగి నిర్మాణానికి 50 సెంట్లు నుండి 1 ఎకరా వరకు స్థలం కేటాయించమని సమాఖ్య లీడర్లు తహశీల్దార్ గారిని సంప్రదించి స్థలం కేటాయింపు వివరాలు జిల్లాకు తెలియ జేసినట్లైతే వాటి నిర్మాణానికి ప్రపోజల్ రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని తెలియజేసారు, అలాగే రైతు ఉత్పత్తి దారుల సమాఖ్యకు అకౌంటెంట్ గా డిగ్రీ మరియు కంప్యుటర్ చదివిన 35 సం.లోపు గల మహిళా రైతు సభ్యులు ఈ నెల 25 లోపుదరకాస్తు చేసుకోవాలి వారిలో ఒకరిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా జీవనోపాధులు ఏపియం ధనంజేయ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ మరియు అనుబంధ రంగాలులో వివిధ రకాల ఆహార ఉత్పత్తులు ప్రోసెసింగ్, ప్యాకింగ్, బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ పై ఆసక్తి కలిగిన సభ్యులుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అలాగే ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులుకు ఉన్న డిమాండ్ మరియు ఆరోగ్యం దృష్ట్యా ప్రతి సభ్యురాలు తనుకున్న పొలంలో కొంత మేరకైన ప్రకృతి వ్యసాయ పద్దతులు పాటించాలని దీనికి వారు తీసుకొంటున్న వివిధ రకాలో ఋణాలు లో ఒక దేశీయ ఆవు పెంచుకోవాలని, దీనితోపాటు అనుబందంగా పొట్టేలు పిల్లలు, పెరటి కోళ్ళు పెంపకం ద్వారా కూడా అదనపు ఆదాయంతో పాటు వారి కుటుంబానికి పౌష్టిక ఆహారం లభిస్తుందని తెలియ జేశారు. అనంతరం ఏపియం మునెయ్య మాట్లాడుతూ ఇకమీదట ప్రతి నెల 15వ తేది రైతు ఉత్పత్తి దారులు సంఘాల మొదటిలీడర్లుతో మరియు 28వ తేదీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ లతో సమావేశాలు నిర్వహించుకొని పైన అధికారులు తెలియచేసిన ప్రకారం చర్చించుకొని రైతులు అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలియజేసారు, ఈ సమావేశంలో రైతు సంఘాలు లీడర్లుతోపాటు సిసి లు వెంకటరత్నం, వీరజిన్నప్ప పాల్గొన్నారు.

## తిమ్మప్ప దేవాలయ ప్రాంతాన్ని సందర్శించి
# పాలకమండలిలో తిమ్మప్ప దేవాలయం చర్చిస్తా..

**టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి**



చంద్రగిరి,ఏప్రిల్ 21 మనం న్యూస్: చంద్రగిరి మండలం, తొండవాడ సమీపంలోని పురాతన తిమ్మప్ప దేవాలయాన్ని పునర్మించడం కోసం టిటిడి పాలకమండలిలో చర్చిస్తామని పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి అన్నారు.అత్యంత పురాతన తిమ్మప్ప దేవాలయం తొండవాడ వద్ద వుంది. అన్నమయ్య వారసుడు చిన్నన్నచే నిర్మించబడిన తిమ్మప్ప దేవాలయాన్ని ఆదివారం భాను ప్రకాష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మప్ప దేవాలయం శిధిలావస్థకు చేరుకోవడం బాధాకరమన్నారు.ఆలయ వదిసరాలలోని భూములు అన్యాక్రాంత మైనట్లు తెలిపారు.ఆలయాన్ని పునర్నిర్మించడంతో పాటు దూపదీప నైవేద్యాలకు లోటు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వచ్చే భక్తుల సౌకర్యార్థం డార్మిటరీ నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మప్ప దేవాలయ పరిరక్షణ కమిటీ ఆధ్యక్షుడు మునిగంగిరెడ్డి,సభ్యులు సుబ్రమణ్యం యాదవ్,పాదిరి ధనంజయ రెడ్డి,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వెంకటముని, నాయకులు దీనదయాళ్ నాయుడు. దొరస్వామి, శానంబట్ల మురళీ రెడ్డి, టి.ఎ.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రాల్లో పౌష్టికాహారంపై అవగాహన



బంగారు పాల్యం తవణంపల్లి ఏప్రిల్ 21 మనం న్యూస్ తవణంపల్లి మండలంలోని సోమవారం అంగన్ వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం పక్షోత్సవాల్లో భాగంగా గర్భిణీలు,చిన్నారులు తీసుకొని ఆహారంలో పౌష్టికాహార ప్రాధాన్యతను గుర్తించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండలంలో పక్షోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 2 నుండి 22 వరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. దిగువ తడకర అంగన్ వాడి కేంద్రంలో నిర్వహించిన పక్షోత్సవాల కు ముఖ్య అతిథిగా తవణంపల్లి జడ్పిటిసి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ చైర్మన్ భారతి మదుకుమార్ పాల్గొని గర్భిణీలకు పసుపు, కుంకుమ, స్వీట్లు, పండ్లు, పూలు, గాజులతో సాంప్రదాయబద్ధంగా సీమంతం చేశారు. అనంతరం సోమవారం మత్యం, దిగుతడకర, అంగన్ వాడి కేంద్రాల్లో ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల, సూపర్వైజర్ లావణ్య పర్యవేక్షణలో పక్షోత్సవ వారోత్సవా లను నిర్వహించి పోషణ్ పక్వాడ్ ప్రజల్లో చైతన్యం తీసుకు రావడానికి కృషి చేస్తుందని గర్భిణీలు చిన్నారులు తీసుకునే ఆహారంలో పౌష్టికాహార ప్రాధాన్యతను గుర్తించి అంగన్ వాడి కార్యకర్తలు వైద్య ఆరోగ్యశాఖతో పాటు గ్రామంలో వివిధ వర్గాల ప్రజల భాగస్వామ్యం చేస్తూ స్థానికంగా లభించే ఆహారంలో ఎలాంటి పోషక విలువలు ఉన్నాయో తెలియ జేయడం జరుగుతుందని, ఆరోగ్యవం తమైన సమాజ కోసం ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి వర్కర్లు గర్భిణీ స్త్రీలు తల్లులు పాల్గొన్నారు.

# కమనీయంగా ద్రౌపది కళ్యాణం



**మహాభారతం భక్తులను ఎంతో ఆకట్టుకునే ఒక పురాణ గ్రంథం....**

**కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించిన టిడిపి నేత మడితాటి శ్రీనివాసులు రెడ్డి...**

వీరబల్లి, ఏప్రిల్ 21, మనం న్యూస్: వీరబల్లి మండలం మట్లి గ్రామం మాండవ్య నది ఒడ్డున జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా సోమవారం ద్రౌపది కల్యాణం కమణీయంగా జరిగింది మడితాటి శ్రీనివాసులు రెడ్డి సతీసమేతంగా ఈ కల్యాణం మహోత్సవం లో పాల్గొన్నారు ద్రౌపది కల్యాణోత్సవ ఘట్టాన్ని వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కళ్యాణం అనంతరం భక్తులకు టిడిపి నేత మడితాటి శ్రీనివాసులురెడ్డి సుమారు 2000 మందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది కూడా మట్టి రెడ్డివారిపల్లి గ్రామ ప్రజలు ఎంతో పవిత్రంగా మహా భారతాన్ని జరిపించడం చాలా అభినందనియమన్నారు కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో తమ కుటుంబ సభ్యులు కూడా పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మహాభారతం లో పాండవులు మరియు కౌరవుల మధ్య జరిగిన యుద్ధం ధర్మం అకారం మంచి మరియు చెడుల మధ్య పోరాటం అలాగే మానవ జీవితం యొక్క వివిధ అంశాలు ఉన్నాయనీ భక్తులను ఆకట్టుకునేందుకు ఇది ఒక గొప్ప మార్గమణి వారు కొనియాడారు అనంతరం మహాభారతం కమిటీ నిర్వాహకులు మడితాటి శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు.

## "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"
# ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి.



**జిల్లా ఇంచార్జి ఎస్పీ, ఇ.జి. అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు, ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రిలి**

రాయచోటి, ఏప్రిల్ 21: మనం న్యూస్: "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, జిల్లా ఇంచార్జి ఎస్పీ, శ్రీ. ఇ.జి. అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి గారు పోలీసు అధికారులను ఆదేశించారు.. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఇంచార్జి ఎస్పీ గారి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (పరిపాలన) గారి ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి అదనపు ఎస్పీ గారు నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని అదనపు ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని, జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి తెలిపారు.

# మళ్లీ సొంతగూటికి చేరుకున్న యువ కిరణం నగరిపాటి సంతోష్ కుమార్




రైల్వేకోడూరు ఏప్రిల్ 21 వుదయం న్యూస్: రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కోసం గత కొన్ని సంవత్సరాలుగా తనదైన శైలిలో ఎంతో కష్టపడినా నగరిపాటి సంతోష్ కుమార్ పరిస్థితుల ప్రభావాలు రీత్యా బీసీవై పార్టీ ఇంచార్జ్ బాధ్యతలు తీసుకోవడం తెలిసిందే కాగా చివరకు మళ్లీ టిడిపి గుడికి చేరుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్క రూపానంద రెడ్డి చేతుల మీదుగా ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దుద్యాల అనిత దీప్తి సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చాక నారా చంద్రబాబునాయుడు మరియు తెలుగుదేశం పార్టీ రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి బడుగు బలహీన దళిత వర్గాలకు ఎంతో మేలు చేస్తున్నారని మేలు జరుగుతుంది అని రైల్వేకోడూరు నియోజకవర్గంలో ముక్క రూపానంద రెడ్డి ప్రజల కోసం ఎన్నో అభివృద్ధిలు చేశారని, దళితులని ముందుండి నడిపిస్తూ వాళ్ల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ఆయన విధి విధానాలు ప్రజలకు మేలు చేయాలని ఆయన పట్టుదల చూసి ఆయనకి తోడుగా నిలవాలని తెలుగుదేశం పార్టీలోకి వచ్చాను అని నన్ను నమ్ముకున్న ప్రజలకు నేను విధేయుడు నై ఉంటానని ప్రజల కోసం తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డాను ఇంకా కష్టపడి చంద్రబాబు నాయుడు మరియు ఇన్చార్జివర్యులు రూపానంద రెడ్డి ఆదేశాలను పాటిస్తూ పార్టీని ముందుకు తీసుకు వెళతానని ఆయన తెలిపారు.

# ఈ-సాంకేతిక పరిజ్ఞాన ఘనత సీఎం బాబుదే

**క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివ కుమార్**

**మన మిత్ర వాట్సప్ లతోనే ప్రభుత్వ సేవలు**




చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 21 మనం న్యూస్: సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాన్యుని కూడా అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దేనని క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే కుమార్ అన్నారు. సోమవారం క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ ఆధ్వర్యంలో మన మిత్ర వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవల పై అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొట్టే శివకుమార్ మాట్లాడుతూ సామాన్యుడు కూడా ఒక్క వాట్సాప్ 95523 00009 నెంబర్ తో ప్రభుత్వ సేవలను అందుకోవడం చారిత్రాత్మకమన్నారు. ఒకప్పుడు సామంతులకే పరిమితమైన సాంకేతిక పరిజ్ఞానం, నేడు మారుమూల గ్రామాలలో ఉన్న సామాన్యులకు కూడా అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేనని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న హైదరాబాదును కూడా హైటెక్ సిటీని చేసి సాంకేతిక రంగం లో విప్లవాత్మకమైన సంస్కరణలతో మారుమూల ప్రాంతాలకు కూడా పరిజ్ఞానాన్ని అందించారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక విజన్ ఉన్న నాయకుడని ఆయన కృషి తోనే యువతకు, రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.ఏ వో సతీష్ కుమార్ మాట్లాడుతూ వాట్సాప్ నంబర్ తో మన ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకువాలన్నారు ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపీడీఓ సోమశేఖర్ రెడ్డి,అనంత చంద్రశేఖర్, గురుమూర్తి, మురళి రామక్రిష్ణా రెడ్డి, నాగభూషణం హరినాథ్ రెడ్డి, చిట్టి చెంగయ్య, వెంకటేష్,వెంకటరెడ్డి,కో అర్డినేటర్ గిరి తదితరులు పాల్గొన్నారు.


# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 33 వినతులు

**కమిషనర్ ఎన్.మౌర్య**



తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 33 వినతులు వచ్చాయని డిప్యూటీ కమిషనర్ అమరయ్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 9 మంది తమ సమస్యలు తెలుపగా, 24 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ భూపాల్ హౌసింగ్ కాలనీ లో వెల్డింగ్ షాపు వలన వచ్చే శబ్దాలతో ఇబ్బందిగా ఉందని,అక్కారం పల్లిలో మూసివేసిన కాలువలు వినియోగంలోకి తేవాలని, కుక్కల బెడద తగ్గేలా చూడాలని, చంద్రశేఖర్ రెడ్డి కాలనిలో యూడీఎస్ కాలువ బ్లాక్ అవుతున్నది శాశ్వత పరిష్కారం చూపాలని, శ్రీకృష్ణ నగర్ లో తుడా ఉద్యోగి రోడ్డు ఆక్రమించి గోడ కట్టారు చర్యలు తీసుకోవాలని, నీటి కనెక్షన్ లేకున్నా బిల్లు వస్తోంది పరిష్కరించాలని, రైతు బజారు వద్ద రోడ్డుపై అమ్మకాలు చేస్తుండడంతో రైతు బజారులో వ్యాపారాలు జరగడం లేదు పరిష్కరించాలని, తిలక్ రోడ్డు, రెడ్డి అండ్ రెడ్డి కాలనీల్లో మురుగు కాలువలు పూర్తిగా పాడయ్యాయి బాగు చేయాలని, కొరమేనుగుంట లో గిఫ్ట్ డీడ్ ఇచ్చినా టిడిఆర్ బాండ్ ఇవ్వలేదని, సిపిఆర్ అపార్ట్మెంట్ వద్ద కాలువపై బండలు తొలగించడంతో చెత్త వేస్తున్నారు పరిశీలించాలని, మురుగు కాలువలు శుభ్రం చేయాలని కోరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ.లు, ఏసిపి లు, తదితరులు ఉన్నారు.

# బ్లూమింగ్ బడ్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు ప్రదానం




1 నుండి పదవ తరగతి వరకు.

ం విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యం

ం– విద్యాసంస్థల అధినేత హితేంద్రనాథ్ రెడ్డి

చంద్రగిరి, ఏప్రిల్ 21 మనం న్యూస్ : విద్యార్థుల ప్రతిభాపాటవాలు వీళ్ళకి తీయడమే మా లక్ష్యమని బ్లూమింగ్ బడ్స్ పాఠశాల అధినేత హితేంద్రనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం 2025 బ్లూమింగ్ బడ్స్ అవార్డులుఐదవ తరగతి గ్రాడ్యుయేషన్ మరియు ప్రీ స్కూల్ పిల్లలకు ప్రత్యేకంగా నిర్వహించిన ఒకటవ తరగతి నుండి పదవ తరగతి 2024 2025 విద్యా సంవత్సరానికి వివిధ విభాగాలలో క్రీడలు, గణితం, కంప్యూటర్( ఐఐటీ/నీట్), పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల అధినేత హితేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు వేడుకలలో ప్రతిభ చూపిన విద్యార్థుల వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కూడా ఈ విజయాలలో కీలకపాత్ర పోషించారని అభినందించారు. అదేవిధంగా బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక నైపుణ్యాలు, విజ్ఞానాభివృద్ధి మరియు విశ్వాసాన్ని పెంపొందించడమే మా లక్ష్యం అని హితేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను

# త్వరితగతిన చెల్లించి కూలీలను ఆదుకోవాలి

**ఉపాధి హామీపథకంలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేయండి**

**అధికారపార్టీ నాయకుల మాట విని ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ అవినీతి అక్రమాలకు సహకరిస్తున్న అధికారులు రానున్న రోజుల్లో ఎక్కడున్నా తప్పించు కోలేరు**

**వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి హెచ్చరిక**




రాయచోటి ఏప్రిల్ 21 మనం న్యూస్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పెండింగ్ బిల్లులను త్వరితగతిన చెల్లించి కూలీలను ఆదుకోవాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు పనులు కల్పించి వలసలు నివారించాలన్న ఉద్దేశ్యంతో చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎన్నో అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు నాలుగు మాసాలుగా కూలీలకు బిల్లులు చెల్లించకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు దినసరి కూలీతో జీవనం సాగిస్తున్న కూలీలకు నెలల తరబడి డబ్బులు చెల్లించకపోవడంతో వారి జీవనం దుర్లభంగా మారిందన్నారు కూటమి ప్రభుత్వం నుంచి ఎటువంటి సంక్షేమ పథకాలు అందక వ్యవసాయ కూలీ పనులు సక్రమంగా దొరక్క పోవడంతో ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు బిల్లులు చెల్లించకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు వలసలు నివారించడానికే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు అయితే ఉపాధి హామీ పథకంలో అధికారులు వివక్ష చూపుతున్నారని జాబ్ కార్డులు తీసేస్తామని రాజకీయ కోణంలో అధికారులు మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు ఈ విషయంపై అధికారులు పద్ధతులు మార్చుకోవాలన్నారు అధికార పార్టీ నాయకుల మాటలకు తలొగ్గిన అధికారులు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు అవినీతి అక్రమాలకు సహకరిస్తున్న అధికారులు రానున్న రోజుల్లో ఎక్కడున్నా తప్పించు కోలేరని


ఆయన హెచ్చరించారు జరుగుతున్న ప్రతి పనిపై ఆరా తీస్తున్నామని వీడియోలు ఇతర ఆధారాలతో సహా సేకరిస్తున్నామన్నారు నాలుగేళ్ళ తరువాత అవినీతి అక్రమాలను ఆధారాలతో సహా నిరూపించి ఖచ్చితంగా రికవరీ చేయించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు

అవినీతిని ప్రోత్సహిస్తున్న అధికారులు ఇకనైనా జాగ్రత్తగా ఉంటే మంచిదన్నారు ఉపాధి హామీ చట్టంపై తమకు పూర్తి అవగాహన ఉందన్నారు ఈ పథకంలో ప్రతి చోట ప్రతిరోజూ జరుగుతున్న పనులలో భారీగా అవకతవకలు జరుగు చున్నాయని ప్రభుత్వ సొమ్మును దోచుకు తింటున్నారని ఆయన ఆరోపించారు కూలీలు చేయవలసిన పనులను యంత్రాలతో చేస్తున్నారని ఊర్లలో లేని వ్యక్తుల పేర్లను మస్టర్లలో నమోదు చేయడం చేసిన పనులకే తిరిగి మెరుగులు దిద్ది బెదిరించుకుని బిల్లులు చేయించుకుంటున్నారన్నారు. ఇందుకు సంబంధించి తమ వద్ద వీడియోలతో సహా ప్రాంతాల వారీగా తేదీల వారీగా ఆధారాలు ఉన్నాయన్నారు ఇతర పార్టీల వారికి ఉపాధి పనులు కల్పించమని దౌర్భాగ్యపు పరిస్థితులు నేడు తీసుకువచ్చారన్నారు నామమాత్రంగా సామాజిక తనిఖీలు చేసి పూర్తి చేస్తున్నారన్న విషయాన్ని గుర్తు చేశారు అధికారం ఉందని మీరు చెప్పినట్లే సామాజిక తనిఖీలు ఉండేలా చేసుకుంటున్నారన్నారు అవినీతి అక్రమాలు జరగకుండా చూసి పథక లక్ష్యాలను సాధించేలా ఈ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వం తక్షణం స్పందించి ఉపాధి హామీ పథకంలో పెండింగ్ లో ఉన్న నాలుగు మాసాల బిల్లులను తక్షణమే చెల్లించి కూలీలను ఆదుకోవాలన్నారు. అలాగే పథకంలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని శ్రీకాంత్ రెడ్డి హెచ్చరికలతో కూడిన సూచనలు చేశారు.




## రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీల పోస్టర్ లు ఎంఎల్ఏ చే ఆవిష్కరణ.

మదనపల్లి, ఏప్రిల్, 21,మనం న్యూస్: మదనపల్లి వశిష్ఠ పాఠశాలలో ఈ నెల 26,27 వ తేదీలలో జరుగు సబ్ జూనియర్ షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ పోటీల పోస్టర్ లను ఎంఎల్ఏ శ్రీ షాజహాన్ భాష గారు ఆవిష్కరించారు. రాష్ట్ర స్థాయి పోటీలు మన మదనపల్లె లో జరగడం సంతోషదాయకం అని పట్టణ ప్రజలు పోటీలను తిలకించి క్రీడాకారులను సంతోషపరచాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో జనసేన రాష్ట్ర నాయకులు మై ఫోర్స్ మహేష్ , షూటింగ్ బాల్ అసోసియేషన్ ఛైర్మెన్ జునైద్, రాయలసీమ జిల్లాల షూటింగ్ బాల్ డెవలప్మెంట్ కన్వీనర్ నరేష్ బాబు, అంతర్జాతీయ షూటింగ్ బాల్ క్రీడాకారుడు యూసఫ్ పాల్గొన్నారు



## పాటుకూరి వారి వివాహ నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి ఏప్రిల్ 21 మనం న్యూస్: రాయచోటి పట్టణం పాతరాయచోటి శివాలయం శివాలయంలో సోమవారం రాత్రి కొత్తపేట రామాలయం దగ్గర నివసిస్తున్న పాటుకూరి మధు తమ్ముడు పాటుకూరి శివ వివాహ నిక్షితార్థం వేడుకలకు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్వీయూ కెమిస్ట్రీ బోర్డు ఛైర్మన్‌గా డాక్టర్ రేణుక మాల్యం



మదనపల్లె, ఏప్రిల్ 21,మనం న్యూస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్‌గా అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురం ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ రేణుక ను నియమిస్తూ.. గత మూడురోజుల కితం ఎస్వీయూ వైస్ చాన్సలర్ ఉత్తర్వులు జారీ చేశారు. గత 21 సంవత్సరాలు అధ్యాపకురాలిగా పనిచేస్తున్న డాక్టర్ రేణుక మాల్యం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ బోర్డ్ ఆఫ్ ఛైర్మన్‌గా నియమితులు కావడంపై వాల్మీకిపురం ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ జె.కే.క్రిష్ణమూర్తి, సహచర అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ.. హార్థిక అభినందనలు తెలిపారు. 2004 ఏప్రిల్‌లో మదనపల్లె బీసెంట్ థియోసాఫికల్ కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకురాలిగా విధులలో చేరిన రేణుక మాల్యం, అనంతపురం శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో "విషపూరితమైన లోహాలను నిర్ధారింపు" అనే అంశంపై 2007 నుంచీ 2013 వరకు పరిశోధన చేయడంతో డాక్టరేట్ అవార్డును అందుకున్నారు. డాక్టర్ రేణుక మాల్యం 22 జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో హాజరై వివిధ విభాగాల నుంచీ చేసిన పరిశోధనలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురింపబడ్డాయి. అదేవిధంగా పర్యావరణ పర్యవేక్షణకై క్వాంటం సెన్సార్ నెట్‌వర్క్‌లు, బేరియం డోప్డ్ కాఫర్ పెర్రైటగ నానోపార్టికల్స్ యొక్క హైడ్రోథర్మల్ సంశ్లేషణ, వర్గీకరణకై వ్యవస్థ, వికేంద్రీకృత బ్లాక్‌చెయిన్ ఫ్రేమ్‌వర్క్‌లను ఉపయోగించి బహుళ అద్దెదారుల క్లౌడ్ నిల్వను సురక్షితం చేసిన అంశాలపై స్వయంగా పరిశోధనలు చేసి పేటంట్లను పొందారు. 2004 నుంచీ 2021 ఆగస్టు వరకు మదనపల్లె బీటీ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకురాలిగా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ రేణుకమాల్యంను బదిలీ చేస్తూ.. ఉత్తర్వుల మేరకు 2021 అక్టోబర్ 9న వాయల్పాడు ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులు నిర్వర్తిస్తున్నారు. డాక్టర్ రేణుక మాల్యంకు ఎస్వీయూ కెమిస్ట్రీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్‌గా నియమితులు కావడంపై కళాశాల ప్రిన్సిపాల్, సహచర అధ్యాపకులు, పలువురు మేధావులు హర్షం వ్యక్తం చేశారు.

## కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి

**నేటి విద్యార్థులు రేపటి పౌరులు.. ప్రతి విద్యార్థులకు అండగా ఉంటా..**

**టిడిపి యువ నాయకుడు గల్ల అలియాస్ రాజకుమార్...**



ఎస్ఆర్ పురం ఏప్రిల్ 21( మనం న్యూస్)... గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం డాక్టర్ వి ఎం థామస్ అడుగుజాడల నడుస్తూ... సమాజానికి సేవ చేయాలని ప్రేరణ పొంది ఎస్ఆర్ పురం మండలం తయ్యూరు పంచాయతీ 50 బసవరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, జామెంట్రీ బాక్స్, విద్య ఉపకారణములు, వనరులు సమకూర్చడం చాలా ఆనందంగా ఉందని ఇదంతా స్థానిక ఎమ్మెల్యే వీఎం థామస్ చొరవతో సహకారంతో ప్రేరణ పొంది నేడు పాఠశాలకు సేవ చేయడం చాలా ఆనందంగా ఉందని టిడిపి యువనేత గళ్ళ అలియాస్ రాజ్ కుమార్ అన్నారు.విద్యార్థి దశ చాలా కీలకమని, ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులు సూచించారు. విద్యార్థులకు ఏ అవసరమైన తనను సంప్రదిస్తే ఖచ్చితంగా పాఠశాల కావలసిన వనరులను సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నానని విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు హామీ ఇవ్వడం జరిగింది.ప్రతి విద్యార్థికి ఏ సహాయము వచ్చిన డాక్టర్ ఎమ్మెల్యే వి.ఎం థామస్ సహకారంతో ఈ గళ్ళ అండగా ఉంటాడని విద్యార్థులకు భరోసా కల్పించారు.అనంతరం మండల విద్యాశాఖ అధికారి 2 సబర్మతి, ఆరిమాకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, 50 బసివిరెడ్డిపల్లి ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న ఆధ్వర్యంలో గళ్ళ అలియాస్ రాజ్ కుమార్ కి ఘనంగా సత్కరించడం జరిగింది.


## ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించండి

**మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా**



మదనపల్లి, ఏప్రిల్ 21,మనం న్యూస్: సమస్యల పై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే వాటిని పరిస్కరించాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్ భాషా పాల్గొని అర్జీ దారుల నుండి వినతులను సేకరించారు.. ఈ సందర్భంగా ఆయన మీడియాతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిర్వహిస్తున్నారని తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందని, ఎక్కువగా వీధిలైట్లు తాగునీటి సమస్య మీద వినతులు వస్తున్నాయని వాటిపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించే దిశగా ప్రయత్నం చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు... ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, డి ఈ, ఆర్ ఐ ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవంతమైన స్పెషల్ శానిటేషన్ డ్రైవ్



వెదురు కుప్పం. మనం న్యూస్ ఏప్రిల్ 21: చిత్తూరు జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీలో రోడ్డు పక్క చెత్త దిబ్బలు, పేడ దిబ్బలు లేకుండా చేసి ప్రతి గ్రామ పంచాయతీని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా తిరుమలయ్య పల్లి అన్నీ గ్రామాలలో 15 రోజుల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించబ డుతోందని ఎంపిడివో పురుషోత్తం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం వెదురు కుప్పం తిరుమలయ్య పల్లి పంచాయతీ గ్రామాలలో రోడ్డు పక్కన చెత్తకుప్పలను, పేడ దిబ్బలను జేసీబీ, ట్రాక్టర్ల ద్వారా తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంని వెదురుకుప్పం మండల అభివృద్ధి అధికారి పురుషోత్తం సందర్శించి పారిశుధ్య నిర్వహణపై పలు సూచనలు చేశారు. మిగిలిన గ్రామ లలో కూడా ఇదే విధంగా పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు చేయవలసిందిగా అందరు సర్పంచ్లు, మరియు పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతి చిన్నస్వామి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు, పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## స్విమ్స్ ఆధ్వర్యంలో మొలకలపూడి, తిన్నెలపూడి గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం ఈశ్వరవాక పిహెచ్ సిలోని మొలకలపూడి, చిట్టేడు పిహెచ్ సి పరిధిలోని తిన్నెలపూడి గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. ఈశ్వరవాక పిహెచ్ సిలో ఏప్రిల్ 22న చిల్లమూరు, ఉప్పలమర్తి గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమాల్లో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ విజయకుమార్ రెడ్డి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ సంధ్య, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్య భాను, డాక్టర్ హరిత, సర్పంచులు వి.రాజగోపాల్ రెడ్డి, కె.శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శులు గురవయ్య, రియాజుద్దీన్, స్థానిక నాయకులు డి.వెంకటరమణయ్య, టి.శేఖర్, సుష్మారెడ్డి, ఎంఎల్ హెచ్ పిలు మాధురి, భార్గవి, ఏఎన్ఎంలు హిమబిందు, శ్రీలక్ష్మీ, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


## భావనను సన్మానించిన తలపా దామోదరం రెడ్డి.



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 21,మనం న్యూస్: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన ఏ.భావన అను విద్యార్థినిని శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగాతలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ అత్యంత పేద కుటుంబంలో పుట్టి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించడం చాలా గొప్ప విషయమని ప్రతి విద్యార్థి అదేవిధంగా చదివి వారి గురువులకు వారి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని భావి భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని తెలిపారు కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధం

### కమిషనర్ జీవి పల్లవి అవగాహన



బి కొత్తకోట ఏప్రిల్ 21 మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము 1965లోని సెక్షన్ 288,360,361,364లను గురించి ప్రజారోగ్య చట్టము 1935 నందలి సెక్షన్ 51,25 మరియు 134లను అనుసరించి బి.కొత్తకోట నగర పంచాయతీలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు,సింగల్ యూస్ టీ కప్పులు మరియు ప్లాస్టిక్ కప్పులు పూర్తిగా నిషేదించడమైందని కమిషనర్ జీవి పల్లవి సోమవారం ప్రజలు,దుకాణదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ ఇంటి నుండి వచ్చు వ్యర్ధ పదార్ధములను రోడ్లపైన,కాలువలందు వేయుట మరియు మీ హెూటల్ నుండి వచ్చు వ్యర్ధ పదార్ధములను రోడ్లపైన,కాలువలందు వేయుట మీ వ్యాపారము నుండి వచ్చు వ్యర్థ పదార్ధములను రోడ్లపై నందు కాలువలలో,వేయుట మరియు ఇంటి కప్పులు విప్పిన బోద కసువు ఇతర చెత్త చదారములను రోడ్లు మీద వేయురాదన్నారు.అలావేసిన యెడల దుకాణాదారులకు జరిమానా విధించబడునన్నారు.అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.కావున ప్రజలందరు వారి యొక్క చెత్తను వారి పరిసర ప్రాంతంలోని చెత్త కుండీలలో వేయాలని సూచించారు.

## అంగన్వాడీ కేంద్రాలకు వెయింగ్ స్కేల్స్ వితరణ

### యంగ్ ఇండియా సేవా పౌండేషన్ అధ్యక్షులు తగాది రాజశేఖర్ వెల్లడి



బి.కొత్తకోట ఏప్రిల్ 21 మనం న్యూస్ : యంగ్ ఇండియా సేవా పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్విరామంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ తెలిపారు. సోమవారం పెద్దతిప్పసముద్రం మండలం,కందుకూరు సెక్టారులోని 48 అంగన్వాడీ కేంద్రాలకు ఫౌండేషన్ జాయింట్ సెక్రటరీ మిండిగళ్ళు లక్ష్మణ్,సభ్యులు కళ్లకింద రామాంజులు దాతల సహకారంతో డిజిటల్ వెహింగ్ స్కేల్స్ అందజేయడం జరిగిందన్నారు.అంగన్వాడి కేంద్రాలకు ఇవి ఎంతో ఉపయోగపడతాయన్నారు.వెహింగ్ స్కేల్స్ అందజేసిన దాతలకు,సహకరించిన యంగ్ ఇండియా ఫౌండేషన్ సభ్యులకు అంగన్వాడి కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సోషల్ మీడియా సభ్యులు రెడ్డిబాషా,సూరి,చరణ్,అనిల్,వేణు,జి.రవి,సూపర్వైజర్స్ విజయవాణి,భవాని స్థానిక సర్పంచ్ శంకర,స్కూల్ కమిటీ చైర్మన్ నరసింహులు,స్థానికులు తలారి,మంజునాథ్,గిరి స్వామి,శంకర పోలీస్ సిబ్బంది బావాజన్ పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ నందు పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమతి



అరగొండ రాజేశ్వరి గారు, విశిష్ట అతిథిగా శ్రీమతి భారతి మధు కుమార్ గారు,పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ శ్రీమతి భాగ్య రాణి గారు హాజరయ్యారు. శ్రీమతి భారతి మధు కుమార్ గారు %గ్రా% నిధుల తో పాఠశాలకు పూర్తి రంగులతో నిండుదనం తెచ్చారని శ్రీ %ూా%.మోహన్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు కొనియాడారు. శ్రీమతి లలిత శ్రీ గారు పాఠశాల వార్షిక నివేదికను చదివి వినిపించారు. రాజేశ్వరి గారు పాఠశాలలో అన్ని తరగతుల లో మొదట, ద్వితీయ శ్రేణులలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు, అలాగే నగదు బహుమతులు కూడ అందచేశారు.


## ప్రధానోపాధ్యాయులు పోతుగంటి సిద్దయ్య ను సత్కరిస్తున్న శ్రీ లక్ష్మీ మొబైల్ వ్యవస్థాపకులు ప్రసాద్....



ఎస్ఆర్ పురం ఏప్రిల్ 21( మనం న్యూస్)... వెదురు కుప్పం మండలం, పచ్చికాపల్లం ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సిద్దయ్య సోమవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ దంపతులను శ్రీ లక్ష్మీ మొబైల్ %ు% ఎలక్ట్రానిక్స్ వ్యవస్థాపకులు ప్రసాద్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానించారు. ఆ పాఠశాలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.,ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉపాధ్యాయులు శ్రీ లక్ష్మీ మొబైల్స్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు...

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ముగ్గురికి గాయాలు





సుండుపల్లి ఏప్రిల్ 21 మనం న్యూస్: చిత్తూరు జిల్లా వీకోట దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో సుండుపల్లి మండలం జి రెడ్డివారిపల్లె పంచాయతి తొగట పల్లెకు చెందిన హరి 55 మృతి చెందగా అతని భార్య,సోదరుడు సోదరుని కుమార్తె లతో పాటు ఇంకొందరు గాయపడినట్లు గ్రామస్థులు తెలిపారు హరి నాగరాజు అన్నదమ్ములు వారి కుటుంబ సభ్యులతో కలిసి కేరళ టూర్ కు వెళ్లి తిరిగి వస్తుండగా వీకోట దగ్గర వీరు ప్రయాణించే కారు చెట్టును ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది హరి అక్కడికక్కడే మృతి చెందగా హరి భార్య రెడ్డమ్మ నాగరాజు వారి కూతురు ఝాన్సీ మెడిసిన్ విద్యార్థికి తీవ్ర గాయాలు అయినట్లు గ్రామస్తులు తెలిపారు గాయపడిన వారికి కుప్పం పి ఈ ఎస్ ఆసుపత్రిలో చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగుళూరు ఆసుపత్రికి తరలించారని తిపరి.హరి మృత దేహానికి పోస్టుమార్టం అనంతరం బందువులకు అప్పగించగా స్వగ్రామానికి తీసుకువచ్చారు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## గొర్రెలు జబ్బు పడ్డాయని ఆత్మహత్యకు యత్నించిన యజమాని మృతి

మదనపల్లి ఏప్రిల్ 21,మనం న్యూస్: గొర్రెలు జబ్బు పడ్డాయనే మనస్థాపంతో ఆత్మహత్యకు యత్నించిన యజమాని సోమవారం వేకువ జామున మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రిలో మృతి చెందాడు. తంబళ్లపల్లె మండలంలో జరిగిన ఘటనపై పోలీసుల కథనం.. ముద్దలదొడ్డి గ్రామం ఆవులవారిపల్లికి చెందిన రామచంద్ర పొరుగు గ్రామానికి చెందిన ఓ రైతు దగ్గర రూ.30 గొర్రెలును ఏడాది క్రితం పాలికి తెచ్చాడు. వాటిని మేపుకొంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల ఆ గొర్రెలు జబ్బు పడ్డాయి. వైద్యం చేయించినా వాటికి జబ్బు నయం కాలేదని మనస్థాపంతో ఆదివారం విషం తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబీకులు గమనించి బాధితున్ని వెంటనే మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకు వచ్చి చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం వేకువ జామున మృతి చెందాడు. ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్చి ఉంది

## వైసిపి కోసం నిరంతరం పని చేసే యువ నాయకుడు చంద్రశేఖర్

### చంద్రశేఖర్ గుండెపోటుతో మృతి చెందడం పార్టీకి తీరని నష్టం

### చంద్రశేఖర్ పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మదనపల్లె నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



మదనపల్లి, ఏప్రిల్ 21,మనం న్యూస్.మదనపల్లె మండలం పోతబోలు పంచాయతీ దిగువగాండ్లపల్లి హరిజనవాడకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చంద్రశేఖర్ గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. చంద్రశేఖర్ మృతి ఎంతో భాదించిందని మదనపల్లె నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు.చంద్రశేఖర్ భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా వుంటామని మదనపల్లె నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హామి ఇచ్చారు.కేవలం 29 సంవత్సరాల వయస్సులోనే చంద్రశేఖర్ మృతి భాదించిందని నిస్సార్ అహమ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. చురుకైన యువ నాయకుడు మృతి పార్టీకి తీరని లోటు అన్నారు.

నిస్సార్ అహమ్మద్ తోపాటు పోతబోలు సర్పంచ్ ఈశ్వరయ్య, లక్ష్మీపతి, సుధాకర్, మోహన్ మల్లికార్జున రెడ్డి, గ్రానైట్ మహేష్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచం మెచ్చిన మహెూన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్. మదనపల్లె వైకాపా



## సమన్వయకర్తనిస్సార్ అహమ్మద్.

మదనపల్లి, ఏప్రిల్ 21,మనం న్యూస్: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా మాలమహానాడు ఆద్వర్యంలో మదనపల్లెలో నిర్వహించిన మహా ర్యాలీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ అంబేద్కర్ సూచించిన సమానత్వం సాధించిన నాడే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. ఎన్నో ఓడిదడుకుల మధ్య జీవనాన్ని సాగించి అత్యున్నత శిఖరాలకు చేరిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి మాత్రమే కాదు యావత్ భారతావనికి సొంత ఆస్తిగా చెప్పుకోదగిన వ్యక్తి అన్నారు.అంబేద్కర్ జీవనం స్ఫూర్తిదాయకమని అంతటి స్ఫూర్తిదాయక వ్యక్తి సూచించిన సమానత్వం సాధించిన నాడే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.జాతి యావత్తు గర్వించదగ్గ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశ ప్రజల ఆస్తి అన్నారు.ప్రపంచ మెచ్చిన అపర మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహం ఏర్పాటు చేయించారని, ఎంతో ఉన్నతమైన స్థాయిలో 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేసిన విషయం గుర్తు చేసారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలోనే పయనిస్తుందని అన్నారు. ఈ



## మెగాజాబ్ మేళ ను సద్వినియోగం చేసుకోండి.

### ఎమ్మెల్యే అధిమూలం.

సత్యవేడు, ఏప్రిల్ 21,మనం న్యూస్. సత్యవేడు శ్రీదాస్ ఆర్ట్స్,సైన్స్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్య అభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో ఏప్రిల్ 25వ తేదీన జరగనున్న జాబ్ మేళాకు సంబంధించిన గోడపత్రికలను స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆవిష్కరించారు .సోమవారం స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్ ప్రాంగణంలో సత్యవేడు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ చైతన్య చక్రవర్తి ఆధ్వర్యంలో జాబ్ మేళ పోస్టర్స్ను ఎమ్మెల్యే ఆదిమూలం స్థానిక నేతలు,అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ప్రతినెల ఉద్యోగమేళా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించడానికి పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించినట్టు చెప్పారు. చదువుకున్న నిరుద్యోగులు కూడా వారి నైపుణ్యాన్ని అనుసరించి ఉద్యోగఅవకాశాలను అందుపుచ్చు కోవాలన్నారు. కార్యక్రమంలో సిఐ మురళి,ఎస్సై రామస్వామి,ఎంపీడీవో చంద్రశేఖర్,ఎంఈఓ రవి,దాసుడిగ్రీ కళాశాలకరస్పాండెంట్పురంధాం,టిడిపి మాజీ మండలాధ్యక్షుడు పరమశివం,మురళి( చికెన్చిన్న),పిఎస్ఆర్సుబ్రమణ్యం, శశిమోహ న్నాయుడు, ప్రభాకర్రెడ్డి, జక్కలశివానందం,గణేష్,రాధాకృష్ణ,జనసేన మండలా ధ్యక్షుడు రూపేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఆర్టీసీ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిమూలం.



సత్యవేడు, ఏప్రిల్ 21,మనం న్యూస్: సత్యవేడు ఆర్టీసీ డిపోకు సంబంధించి కొత్త ఆర్టీసీ బస్సుకు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సోమవారం ప్రారంభోత్సవం చేశారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటరమణ ఆధ్వర్యంలో సత్యవేడు టు తిరుమల సర్వీసుకు సంబంధించి కొత్త ఆర్టీసీ బస్సుకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అంతకుమునుపు కొత్త బస్సుకు ఎమ్మెల్యే ఆదిమూలం పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టారు. పలువురుటిడిపినేతలు,అధికారులతో కలిసి ఆర్టీసీ బస్సు ఎక్కి టికెట్ తీసుకొని కొంత దూరం ప్రయాణించారు. కార్యక్రమంలో సిఐ మురళి,ఎస్సై రామస్వామి, ఎంపీడీవో చంద్రశేఖర్,ఎంఈఓ రవి,టిడిపి మాజీ మండలాధ్యక్షుడు పరమశివం, మురళి,పిఎస్ఆర్ సుబ్రమణ్యం,శశిమోహన్నాయుడు,ప్రభాకర్ రెడ్డి, జక్కల శివానందం ,గణేష్,రాధాకృష్ణ,జనసేన మండలాధ్యక్షుడు రూపేష్ కుమార్,ఆర్టీసీ యూనియన్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## ఏ పార్లపల్లి స్కూలును తరలించ వద్దంటూ ఎంఈఓ కార్యాలయం వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు ధర్నా

బుచ్చినాయుడు కండ్రిగ: ఏప్రిల్ 21' మనంఏ పార్లపల్లి స్కూల్లో ఎస్సీ ఎస్టీ విద్యార్థులు



చదువుకుంటున్నారని ఈ స్కూలును పీవీ కండ్రిగ తరలించవద్దని ఏ పార్లపల్లి, లక్ష్మీపురం స్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఈఓ కార్యాలయం నందు ధర్నా నిర్వహించి ఎంఈఓ ముని సుబ్రహ్మణ్యం కు వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పిల్లలు దగ్గర ఉన్న స్కూలుకే చదువుకునేందుకు సౌకర్యంగా ఉంటుందని, పివి కండ్రిగ స్కూలుకు విద్యార్థిని తరలిస్తే విద్యాభ్యాసన సాధ్యపడదని వాపోయారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులను సెంటర్లను ఇలా తరలించడం పేద విద్యార్థుల చదువుకు ఆటంకమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## అరగొండ జిల్లా పరిషత్ హై స్కూల్ పాల్గొన్న జడ్పిటిసి భారతి మధు

బంగారు పాల్యం. తవణంపల్లి ఏప్రిల్ 21 మనం న్యూస్. తవణంపల్లి మండలంలోని అరగొండ గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ నందు పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమతి అరగొండ రాజేశ్వరి గారు, విశిష్ట అతిథిగా జడ్పిటిసి. భారతి మధు కుమార్ పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ భాగ్య రాణి హాజరయ్యారు. భారతి మధు కుమార్ మాట్లాడుతూ %గ్రా% నిధుల తో పాఠశాలకు పూర్తి రంగులతో నిండుదనం తెచ్చారని %ూా%.మోహన్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు. కొనియాడారు. లలిత పాఠశాల వార్షిక నివేదికను చదివి వినిపించారు. మాజీ సర్పంచి. రాజేశ్వరిపాఠశాలలో అన్ని తరగతుల లో మొదట, ద్వితీయ శ్రేణులలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు, అలాగే నగదు బహుమతులు కూడ అందచేశారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య

గుడిపాల ఏప్రిల్ 21 మనం న్యూస్: ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యను



అందిస్తున్నారని ప్రతి ఒక్క తల్లిదండ్రు గమనించి ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో తమ పిల్లలను చేర్పించాలని నరహరిపేట జడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ టి ఆర్ ఢిల్లీ బాయ్, ఉపాధ్యాయులు అన్నారు. సోమవారం మండలంలోని రామ్ భద్రపురం పంచాయతీలో కన్వాసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల కళాశాలలో ప్రభుత్వం అనేక సౌకర్యాలు చేయడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తుకు పెద్దపీట వేస్తుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్.వెంకటేశులు ఇతరులు పాల్గొన్నారు